APTEL /26/A1193


నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
# శుభోదయం
తెలుగు దినపత్రిక

GK MEDIA
కావలెను
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో
పనిచేయుటకు
జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్స్, రిపోర్టర్స్ కావలెను
సంప్రదించవలసిన నెం:
9696571571
GK Media Broadcasting Network

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 2 సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 గురువారం 19 ఫిబ్రవరి 2026 వెల : 05/-

## ఏపీ అభివృద్ధికి కీలక అడుగు

### భారీ పెట్టుబడులకు SIPB ఆమోదం



అమరావతి, (ఫిబ్రవరి 18) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉండవల్లి క్యాపు కార్యాలయం లో ఇవాళ (బుధవారం) 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులపై మాట్లాడారు. మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,692 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన వివిధ పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాశ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

♦ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (ఫిబ్రవరి 18) : హైదరాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. సచివాలయంలో హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. L1 కింద 4,800 మందికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చామని స్పష్టం చేశారు. L2 కింద హైదరాబాద్ నుంచి 4.22 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. భాగ్యనగరంలో స్థలాల సేకరణతో +o5 నుంచి +o10 వరకు ఇళ్ల నిర్మాణ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని

మిగతా 2లో...

## అజిత్ పవార్ విమాన ప్రమాదం రోజే 75 ఫైళ్ల క్లియరెన్స్‌పై వివాదం



2లో

ముంబై, (ఫిబ్రవరి 18) : ఎన్‌సీపీ నేత అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంపై ఆ పార్టీ నేతల్లో ఇప్పటికీ అనుమానాలు వ్యక్తవుతున్నాయి. విమాన ప్రమాదంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ ఎన్‌సీపీ ఒక విజ్ఞాపన

## ధరణి దోపిడీపై ఉక్కుపాదం

### మంత్రి పొంగులేటి



హైదరాబాద్, (ఫిబ్రవరి 18) : ధరణి దోపిడీపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సచివాలయంలో ధరణిపై ఉన్నత స్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి ఇవాళ (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణి వ్యవహారంలో తీగ లాగితే డొంక కదిలినట్లు అక్రమాలు

2 లో

### ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాన్వాయ్‌కి

## ప్రమాదం..

విశాఖపట్నం, (ఫిబ్రవరి 18) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాన్వాయ్‌కి స్వల్ప ప్రమాదం జరిగింది. ఇవాళ (బుధవారం) ఉదయం విశాఖపట్నంలోని సిరిపురం నుంచి పెద్ద వాల్తేరు వైపు వెళ్తుండగా.. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో కాన్వాయ్‌లోని ఓ వాహనం హఠాత్తుగా బ్రేక్ వేసింది. దీంతో వెనక వైపుగా వస్తున్న మరో కాన్వాయ్ ముందున్న వాహనాన్ని ఢీకొట్టింది.

2లో



### జాతీయ భద్రతకు

## రాహుల్ ప్రమాదకారి..

### రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, (ఫిబ్రవరి 18) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్‌కు సంబంధాలు ఉన్నాయని, ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమని అన్నారు. దేశంలోనూ, విదేశీ పర్యటనల్లోనూ ఆయన నక్సలైట్లు, వేర్పాటువాదులు, సిద్ధాంతకర్తలు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ వంటి వ్యక్తులతో సమావేశమవుతున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఆయనలాంటి విపక్ష నేతను తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. ఏఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో కలిగిన



2లో

### అల్లూరు జిల్లా ఎస్పీ ఎదుట ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులు

## లొంగుబాటు



పాడేరు, ఫిబ్రవరి 18: ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ

(మిగతా 2వ పేజీలో)

### టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో

## చర్చకు సిద్ధం

### హోంమంత్రి అనిత



అమరావతి, (ఫిబ్రవరి 18) : టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని, ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని నిన్న (మంగళవారం) సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో అనిత మాట్లాడారు.

టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ 34 సంవత్సరాలుగా ఉన్న సంస్థ అని.. హెరిటేజ్ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధన పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు.

**సభలో రాద్ధాంతం చేస్తే కుదరదు..**

వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు

2 లో

### అసెంబ్లీలో జరిగే చర్చలు

## ఎలా ఉన్నాయ్..

### విద్యార్థులతో అయ్యన్న మాటామంతి



అమరావతి, (ఫిబ్రవరి 18) : అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి విద్యార్థులు ఇవాళ (బుధవారం) వచ్చారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల

మిగతా 2వ పేజీలో..

### మంత్రి నారా లోకేశ్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్

## ప్రశంసలు




రాజమండ్రి, (ఫిబ్రవరి 18) : ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు. రాజమండ్రిలో ఇవాళ(బుధవారం) మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.

2 లో

### బంగాళాఖాతంలో అల్పపీడనం ఎఫెక్ట్..

## ఢిల్లీలో తేలికపాటి వర్షం..



న్యూఢిల్లీ: ఢిల్లీ NCRలోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం ఉదయం తేలికపాటి వర్షం కురిసింది. ఇండియా గేట్, కర్తవ్య మార్గ్, అక్షరధామ్ ఆలయం ప్రాంతంలో వర్షం పడటంతో రోడ్లు తడిసి ముద్దయ్యాయి. ప్రధాన రహదారుల్లో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో చాలా సేపటి వరకూ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ సీజన్ లో మొదటిసారిగా ఢిల్లీలో గరిష్ఠంగా 31.6 డిగ్రీల సెల్సియస్ (31.6°C) ఉష్ణోగ్రత

మిగతా 2లో...

# జాతీయ భద్రతకు రాహుల్ ప్రమాదకారి..

అంతరాయంపై రిజిజు మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సందడి, గందరగోళం వంటివి ఉంటాయని, ప్రతి పార్టీకి సొంత ఎజెండాలు ఉండటం వల్ల సభలో ప్రస్తావించాలని అనుకుంటాయని చెప్పారు. అయితే సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసరడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడంతో తాను అసహనానికి గురైనట్టు తెలిపారు. రాహుల్ చిన్న పిల్లల చర్యలు చేస్తూ, బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విపక్షాలకు ప్రాతినిధ్యం వహించాల్సిన నేత సభ బయటకు వెళ్లడం, ద్రోహులంటూ మాట్లాడటం, బైఠాయింపులు చేయడం, ఆముద్రిత పుస్తకంలోని విషయాల గురించి పట్టుబట్టడం వంటివి చిన్నపిల్లాడి చేష్టలని తప్పుపట్టారు. పార్లమెంటు వెలుపల కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ భిట్టూతో ఆయన వ్యవహరించిన తీరును సైతం రిజిజు ప్రస్తావించారు. ఎప్‌స్టీన్ వివాదం నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీని ప్రస్తావిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను రిజిజు తప్పుపట్టారు. 'రాహుల్ గాంధీ అనుచరులు సైతం ఆయనను ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదో గ్రహించాలి. ఆయన మాట్లాడే దాంట్లో నిజం ఉండదు. ప్రధాన మంత్రి ఎవరినైనా కలిసి ఉంటే, అలాంటి డాక్యుమెంట్లు ఉండి ఉంటే వాటిని చూపించాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రధానమంత్రి పేరును లాగుతున్నారు. ఇలాంటివన్నీ తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి' అని రిజిజు చెప్పారు. కాంగ్రెస్‌లో ఒకప్పుడు పరిపక్వత కలిగిన నాయకులు ఉండేవారని, ఏ పనిచేసినా, ప్రసంగించినా పరిపక్వత కనిపించేదని, క్రమంగా రాహుల్ గాంధీ వంటి నాయకుల స్థాయికి వచ్చేసిందని విమర్శించారు. రాహుల్ చుట్టూ తిరిగే వాళ్లంతా ఆయనలాగానే అవుతున్నారని రిజిజు అన్నారు.

# అల్లూరు జిల్లా ఎస్పీ ఎదుట ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులు లొంగుబాటు

బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ– డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ (DCM), బద్సే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ (ACM)గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు – ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు..

సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# అజిత్ పవార్ విమాన ప్రమాదం రోజే 75 ఫైళ్ల క్లియరెన్స్‌పై వివాదం

పత్రాన్ని కూడా ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు అందజేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కీలక విషయం వెలుగుచూసింది. అజిత్ పవార్ విమానప్రమాదానికి గురైన జనవరి 28న కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ నిర్ణయం జరిగింది. మైనారిటీ స్కూళ్లకు సంబంధించిన 75కు పైగా ఫైళ్లను మహారాష్ట్ర మైనారిటీ శాఖ క్లియర్ చేసింది. మైనారిటీ విద్యా సంస్థల గుర్తింపు, ఆమోదానికి సంబంధించిన ప్రపోజల్స్ కలిగిన ఫైళ్లు ఇందులో ఉండటం సంచలనమవుతోంది. ఈ పరిణామం రాజకీయ, అడ్మినిస్ట్రేటివ్ సర్కిల్స్‌లో అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఇంత పెద్ద సంఖ్యలో ఫైళ్లను ఒకే రోజులో క్లియర్ చేయడం వెనుక అవకతవకలు జరిగినట్టు విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. 'ఇంత స్వల్ప వ్యవధిలో పెద్ద మొత్తంలో ఫైళ్లు క్లియర్ చేయడం అనుమానాలకు తావిస్తోంది. సరైన విధివిధానాలు, స్క్రూటినీపై అనుమానాలున్నాయి' అని విపక్ష నేత ఒకరు అన్నారు. కాగా, ఈ వివాదంపై ప్రభుత్వం తక్షణ విచారణను చేపట్టింది. మహారాష్ట్ర మైనారిటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ మిలంద్ షెనోయ్‌ను బదిలీ చేసింది. ప్రభుత్వ విచారణ తర్వాతే పూర్తి వివరాలు బయటకు వస్తాయని అధికారులు చెబుతున్నారు.

# స్వర్ణ వార్డు కార్యాలయంను పరిశీలించిన కలెక్టర్



గుంటూరు, ఫిబ్రవరి 18 : బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం రహదారి సమీపంలోని ఎన్ ఎస్ పీ కెనాల్స్ క్వార్టర్స్ లోని 83,84 స్వర్ణ వార్డు కార్యాలయంను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. స్వర్ణ వార్డులో రికార్డులు పరిశీలించి, వార్డు పరిధిలో జరుగుతున్న యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహశీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేశ్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు..

తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయొద్దు..

విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని సూచించారు. వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని.. వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకు కూడా నష్టమే జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

# ధరణి దోపిడీపై ఉక్కుపాదం

బయటపడుతున్నాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విచారణలో స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల భారీ దోపిడీ బయటపడిందన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలు సాంకేతికం కాదని.. వ్యవస్థాగతంగా సృష్టించినవేనని తెలిపారు. అనుమానాస్పద భూముల డేటా, లాగిన్ వివరాలు డిలీట్ చేసినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వెంటనే ధరణి పోర్టల్‌పై కోడ్ ఆడిట్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విదేశీ సంస్థ టెర్రాసిస్ నిర్వహణ వల్లే సమస్యలంటూ ఆరోపణలు వచ్చాయని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ధరణి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రతి పైసా వసూల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల ఏర్పాటుపై మంత్రులు సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా అందజేస్తామని.. నిజమైన లబ్ధిదారుల ఎంపికే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయ్..

అయ్యన్న పాత్రుడు విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు. అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు. చర్చలు బాగా జరుగుతున్నాయని విద్యార్థులు చెప్పారు. సీఎం చంద్రబాబును చూడాలని ఉందని చెప్పారు విద్యార్థులు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అక్కడికి వెళ్లారని చెప్పారు అధికారులు. అసెంబ్లీ సమావేశాలు చూసిన పలువురు విద్యార్థులు తమకు పోలవరం ప్రాజెక్టు కూడా చూడాలని ఉందన్నారు. ఈసారి నుంచి విద్యార్థులకు పోలవరం ప్రాజెక్టుని కూడా సందర్శించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటిచ్చారు. తమకు అసెంబ్లీ సమావేశాలు నేరుగా చూడటం కొత్త అనుభూతి కలిగిందని విద్యార్థులు పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం ఎఫెక్ట్.. ఢిల్లీలో తేలికపాటి వర్షం..


నమోదైంది. గత ఐదు సంవత్సరాలలో ఫిబ్రవరి మాసంలో ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్ (30శీజ) దాటడం ఇదే తొలిసారని డేటా చెబుతోంది. చివరిసారిగా 2021, ఫిబ్రవరి 11న 30.4 డిగ్రీల సెల్సియస్ (30.4°C)గా నమోదైంది. మరోవైపు పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, చండీగఢ్ రాష్ట్రాల్లో ఫిబ్రవరి 18, 19 రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాన్వాయ్‌కి ప్రమాదం..

ఈ ఘటనలో వాహనం ముందు భాగం స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఎవరికీ ఎలాంటి గాయాలు, ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఈ ప్రమాద సమయంలో పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లో లేరని అధికారులు తెలిపారు. ఆయన్ని పికప్ చేసుకోవడానికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

# అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఏ.ఎన్.ఆర్.కళాశాల విద్యార్థికి ప్రథమ స్థానం


పిబ్రవరి 18(గుడివాడ):నేపాల్ లోని పొఖారా ప్రాంతంలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఏ.ఎన్.ఆర్ కళాశాల విద్యార్థి గొంగడి దుర్గ సత్యనారాయణ, బి.ఎ. ద్వితీయ సంవత్సర ము 66 కే.జీ.ల విభాగంలో (బెంచ్, డెడ్, స్క్వాడ్) మొత్తం 610 కేజీ.ల బరువును ఎత్తి ప్రథమ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు,కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్



బి.ఎస్.ఎస్. పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి, విద్యార్థిని అభినందించారు.

# పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొలుసు పార్థసారధి

## -ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీ ఆవిష్కరణ



పిబ్రవరి 18(విజయవాడ): రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియాకీలక స్థానం కలిగి ఉందన్నారు. పాత్రికేయులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని కొనియాడారు. వారి సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ డైరీని మంత్రి బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా వంతెనలా పనిచేస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుందని చెప్పారు.

ఈ డైరీకి సంపూర్ణ ప్రాయోజకత్వం అందించిన అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్చుతరావు, డైరెక్టర్ బొప్పన నాగభూషణంలను మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పాత్రికేయుల కార్యక్రమానికి కార్పొరేట్ సంస్థలు సహకరించడం శుభపరిణామమని, ఇలాంటి సహకారం సమాజానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు , ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, కోశాధికారి ఏడుకొండలు , యూనియన్ నాయకులు జి. విజయకుమార్, గోపీనాథ్, బొప్పన రవికుమార్, మల్లికార్జునరావు, నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ డైరీ పాత్రికేయుల వృత్తి కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరమని మంచి సమాచారం పొందుపరిచారని సభ్యులు అభిప్రాయపడ్డారు.

# తెనాలిలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

తెనాలి, ఫిబ్రవరి 18 : జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తెనాలిలో విస్తృతంగా పర్యటించారు. తెనాలి మున్సిపల్ ప్రాంతంలో మురుగునీటి శుద్ధి ప్లాంటును (ఎస్.టి.పి), టిడ్కో ఇళ్లను, డంపింగ్ యార్డ్ ను, బుర్రిపాలెం రోడ్డులో అర్బన్‌హౌసింగ్ లేఔట్ ను, ఘనవ్యర్థాల నిర్వహణకేంద్రంను, నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతంలో ఉన్న ఎస్.టి.పి లో 10 ఎం.ఎల్.డి నీటిని శుద్ధి చేయడం జరుగుతోందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 17 ఎం.ఎల్.డి మురుగు నీరు శుద్ధి చేయాల్సి ఉందన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ పరిశీలించడం జరిగిందని చెప్పారు. టిడ్కో గృహాలను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వాటి నిర్మాణ నాణ్యతను పరిశీలించామన్నారు. బుర్రిపాలెం లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించడం జరిగిందని చెప్పారు. 2,880 గృహాలు నిర్మించాల్సింది ఉందని, వాటిని త్వరగా పూర్తి చేయుటకు లబ్ధిదారులకు సరైన అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు చెప్పారు.

# రవాణా రంగంలో ఎఫ్ సి ఎల్ ఎల్ ఆర్ లైసెన్స్ లను ప్రైవేటీపరం చేయడానికి మానుకోవాలి

**- నగిరి లోనే ఆటోలకు ఎఫ్ సి చేయాలని , ఆటో కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించాలని కోరుతూ నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరసన**

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్**





నేటి శుభోదయ .చిత్తూరు జిల్లా నగిరి : ఈరోజు నగరి ఆటో కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రవాణా రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ నగిరి నిండ్ర విజయపురం మండలాల్లో ఉన్న ఆటోలకు ఎఫ్ సీ చేయాలను కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్ లాజర్ ఆర్ముగం అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఆటో టాక్సీ యూనియన్ నాయకులు భాష రవి ఏసు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఎల్లలర్ ఎఫ్సీలన్నీ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగాన్ని ప్రైవేటు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము దీనివలన నియంత్రణ లేకుండా ఇబ్బంది పడతారు కావున ఇప్పటికైనా ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతున్నాము. నగరిలో ఆటోలు ఎఫ్సీ చేసుకోవాలంటే గతంలో ఉమ్మడి జిల్లాలో పుత్తూరులో చేసుకోవడం జరుగుతుండేది కానీ జిల్లా విభజన తర్వాత ఎఫ్ సి లు చేసుకోవాలన్న ఆటో కార్మికులు బంగారుపాళ్యం వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది దీని వలన ఒక రోజుల్లో పని అవదు ఆర్థిక భారం కూడా అధికంగా పడి కార్మికుల ఇబ్బంది పడుతున్నారు అందువలన నగరి =ూ కార్యాలయం ఉన్నందున నగిరి లోనే ఎఫ్సి చేయాలని కోరుతూ ఈరోజు నగిరి గారికి టాక్సీ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా =ఇూ గారు మాట్లాడుతూ మీ సమస్యలను పై అధికారులకు పంపిస్తామని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ టాక్సీ యూనియన్ నాయకుల భాష సుబ్రమణ్యం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి సత్తార్ నాయకులు లాజర్ గోపాల్ ఏసు ఆర్ముగశీ జార్జ్ గోవింద రెడ్డి రవి శివ అయ్యప్ప పాల్గొన ఆటో కార్మికులు.

# అంబేద్కర్ భవనానికి స్థలం ఇవ్వండి




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : అంబేద్కర్ భవనానికి స్థలం ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు జగ్గంపేట నియోజకవర్గంలో సుమారుగా 10 వేల మంది దళితులు ఏవైనా ఫంక్షన్లు చేసుకోవాలంటే స్థలము లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుని కోరగా అంబేద్కర్ భవనం కోసం సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని చూపించి సర్వే చేయిపించి కలెక్టర్ కు ప్రపోజల్ పంపినారు సి ఎస్ ఆర్ ఫండ్ నుండి కోటి రూపాయలు కావాలని ప్రపోజల్ చేసినారు ఫైల్ అంతా రెడీ అయ్యే సమయానికి ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో దగ్గరగా వచ్చిన ఫైలు ఆగిపోయినది తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారిని అలాగే కలెక్టర్ గారికి కాపు కళ్యాణమండపంలో మొట్ట మొదటిగా ఏర్పాటు చేసిన మీటింగ్ కు అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ వారు దళిత నాయకులు అందరూ కలిసి జరిగిందంతా వివరించగా ఆ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ టిడిపి నాయకులు ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు గారికి నెహ్రూ గారే దగ్గరుండి మెమోరాండం అందించినారు ఇది జరిగి రెండు సంవత్సరములు అవుతున్న అంబేద్కర్ భవన స్థలానికి నిధులు రాలేదని శాసనసభ్యులు వారిని అడగగా అంబేద్కర్ మీకే కాదు మాకు అంబేద్కర్ అని చెప్పి ఇండస్ట్రియల్ పార్కు కి శంకుస్థాపన చేశారు నిధులు కేటాయించి వర్క్ మొదలుపెట్టి ఉన్నారు. అదే అంబేద్కర్ భవనానికి స్థలం ఇంతవరకు స్థలం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అయితే నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పీజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయగా ఎక్కడ ఫైల్ అక్కడే ఆగిపోయినాయి అని లెటర్ పూర్వకంగా నమాచారం అందించినారు దీనిపై జిల్లా కలెక్టర్ గారిని కలవగా ఎక్కడైతే ఆగిందో ఆ రికార్డు అంత తెప్పించుకుని 4/12/2025వ తేదీన సర్వేనెంబర్ 59, 30 సెంట్లు స్థలం స్థానిక తహశీల్దార్ గారికి ఆర్డర్స్ ఇచ్చినారు రెండు నెలలు గడుస్తున్నా తహశీల్దారు గారు కాలయాపన చేస్తున్నారు తప్పించి స్థలాన్ని అప్పగించడానికి ఇష్టపడడం లేదు . ఆయన వద్దకు రోజుకి రెండుసార్లు వెళుతున్నాము ఇదిగో అదిగో అంటున్నారు తప్పించి స్థలం అయితే ఇవ్వడం లేదు రోజు సమయం కాలేయాపన అవుతుంది అదే ఎమ్మెల్యే గారికి స్థలం కావాలి అంటే క్షణాల పైన వెళ్లి మరీ అప్పగిస్తున్నారు అంబేద్కర్ భవనం అనేసరికి ఎటువంటి చలనం కనిపించడం లేదు కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని అంబేద్కర్ భవనానికి మేమే స్వాధీనం చేసుకుని అంబేద్కర్ భవనం నిర్మించుకుంటామని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు

# బిలేగేట్స్ పర్యటనపై వైసిపి విష ప్రచారం సిగ్గుచేటు

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు**



అమరావతి ఫిబ్రవరి 18, నేటి శుభోదయ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ను బిలేగేట్స్ పొగడటాన్ని జీర్ణించుకోలేక బిల్ గేట్స్ పర్యటన పై జగన్ పేటిఎం బ్యాచ్ విషం కక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడడం జగన్ కు ఏ మాత్రం ఇష్టం లేదని మరొకసారి రుజువైందని ఆయన విమర్శించారు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పై ఆరోపణలతో సాక్షి మీడియా దిగజారి ప్రవర్తిస్తుందని ఆయన విమర్శించారు. ప్రపంచానికి సేవ చేసిన వ్యక్తిని అపవాదులతో కించపరచడం సాక్షి మీడియా ఓర్వలేని తనానికి నిదర్శనమని ఆయన అన్నారు బిల్ గేట్స్ అమరావతి పర్యటన పై జగన్ పేటిఎం బ్యాచ్ విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు రాష్ట్రానికి గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ రావడం ఏపీకి గర్వకారణమని ఆయన కొనియాడారు ఆరోగ్యం, విద్య, వ్యవసాయం రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సేవలు ప్రపంచానికి తెలుసు అని, ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని, ఇప్పుడు ఏపీ అభివృద్ధికి సహకరించేందుకు వచ్చిన అతిథిని దూషించడం దుర్మార్గమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంతర్జాతీయ పెట్టుబడులకు ఏపీ ఆకర్షణగా మారుతోందని ఆయన తెలిపారు. బిల్ గేట్స్ పర్యటనతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని ఆయన కొనియాడారు రాజకీయ ద్వేషంతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడం జగన్ కు తగదన్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి జగన్ బ్యాచ్ ఓర్వలేక ఇలాంటి దుష్ప్ర చారాలు చేయడం సిగ్గుచేటు అని పాతర్లరమేష్ విమర్శించారు

# చింతలపూడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సమయానికి అందని వైద్యం



చింతలపూడి ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : రోజు ఉదయం 6:30 గంటలకు ఒక వ్యక్తి మోటార్ సైకిల్ సెల్ఫ్ యాక్సిడెంట్ అయ్యి చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి వెళితే హాస్పటల్లో కనిపించని డ్యూటీ డాక్టర్ నర్సులు మరియు సిబ్బంది తలుపులు వేసుకొని నర్సులు లోపల ఉన్నారని తెలుసుకొని తలుపులు కొట్టగా ఒక నర్స్ వచ్చి ఏమైంది అడగగా తలకి గాయం అయింది బ్లీడింగ్ అవుతుంది అని చెప్పగా బెడ్ మీద కూర్చో పెట్టండి బాయ్ టీ తాగడానికి వెళ్లారు ఒక పది నిమిషాలు లో వస్తారని చెప్పినా నర్స్ కానీ బాయ్ మాత్రం ఐదు నిమిషాల్లో వచ్చి గాయమైన వ్యక్తికి ట్రీట్మెంట్ చేసి కుట్టిలు వేసి నవ్వుతూ వంద రూపాయలు ఇవ్వాలని అడిగారు డబ్బులు లేవంటే ఫోన్ పే చేయాలి మరి అని అడిగిన బాయ్ కానీ ట్రీట్మెంట్ అయ్యేంతవరకు ఒక నర్సు మాత్రమే హాస్పిటల్ లో కనిపించిన పరిస్థితి మిగిలిన సిబ్బంది గానీ నర్సులు గాని ఎవరు కనిపించని పరిస్థితి తలుపులు కొట్టి పేషెంట్లు వచ్చారు రావాలి బయటకి అని పిలిచిన రాని నర్సులు చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఏరియా హాస్పిటల్ లో సిబ్బంది సరిపోవటం లేదని ఉన్నతాధికారులతో మాట్లాడి సిబ్బందిని మరియు అని విభాగాల వైద్యులను నియమించిన హాస్పటల్ సిబ్బంది మాత్రం చేతివాటం మరియు సరైన వైద్యం అందించకపోవడం మరియు సిబ్బంది బాధ్యతారాహిత్యం కారణంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారు

# ప్రతి రైతుకి విశిష్ట నమోదు సంఖ్య తప్పనిసరి



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 18 న్యూస్ : రైతు విశిష్ట నమోదు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రేషన్ ) రైతులు ఆయా గ్రామాల రైతు సేవ సిబ్బంది ని కలిసి చేయించు కోవాలని వ్యవసాయ అధికారిణి స్వాతి తెలిపారు. వెలుగోడు పట్టణం లోని రైతు సేవా కేంద్రం లో బుధవారం విశిష్ట నమోదు సంఖ్య పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ ఉంటేనే పి ఎం కిసాన్ అమౌంట్ మరియు యూరియా పంపిణి మరియు ఇతర వ్యవసాయ ప్రయోజనాలు లబ్ది చేకూరుతాయని అన్నారు. ఈనెల 20 లోపు సొంత భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని తెలిపారు.

# ఆర్సిఎం చర్చిలో ఉపవాస దీక్షలు ప్రారంభం



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి18 (బేతు రంగా, నేటి శుభోదయం) : జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్సిఎం చర్చిలో విభూది బుధవారం సందర్భంగా ఉపవాస దీక్షలను రెవరెంట్ పాస్టర్ జయరాజ్ ప్రారంభించారు. 200 మంది విశ్వాసులకు నుదుట విభూది శిలువను వేసి దీక్షలు ఇచ్చారు. గుడ్ ఫ్రైడే వరకు 40రోజుల పాటు దీక్షలు కొనసాగిస్తారు.

# షేక్ ముస్తఫాను పరామర్శించిన టిడిపి నాయకులు గన్ని వీరాంజనేయులు పారేపల్లి రామారావు

**కొండ్రెడ్డి కిషోర్**



జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 18 నేటి శుభోదయం : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డు చైర్మన్ పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అయిన షేక్ ముస్తఫా తల్లి షేక్ సుఫియా బేగం ఇటీవల మృతి చెందారు షేక్ ముస్తఫా ని అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పారేపల్లి రామారావు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఓబులనేవి వెంకన్న బాబు ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ పీర్ అహ్మద్ కొండ్రెడ్డి కిషోర్ మాణికల నాగేశ్వరరావు బొప్పర రాజ్ పాల్ కుమార్ గురుజు ఉమామహేశ్వరి కరాటం ఉమామహేశ్వరరావు బత్తిన చిన్న కరటూరి రమాదేవి పరిమి సత్తిపండు రామకృష్ సిపిఐ రమణ రాజు సుంకర బాబు సీతారాంబాబు సౌజన్య బాబురావు తోటి కుంట దుర్గారావు పొదిలి ఫణి శర్మ పాకనాటి కాశి తదితరులు పరామర్శించి సానుభూతి తెలియజేశారు

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట,ఫిబ్రవరి 18, ( బేతు రంగా,నేటిశుభోదయ) : జగ్గయ్యపేట న్యాయవాదులు విధులను బహిష్కరించారు రంగారెడ్డి జిల్లాకు చెందిన న్యాయవాదులు ఖాదీర్, స్వప్నల హత్యకు నిరసనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం పిలుపుమేరకు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ బుధవారం విధులు బహిష్కరించింది. అధ్యక్షుడు అన్నెపాగ సుందర్రావు నాయకత్వంలో నిరసన తెలిపిన న్యాయవాదులు, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, న్యాయం కోసం పోరాడేవారి ప్రాణాలకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జ్యోతుల నవీన్ కి వస్తున్న ప్రజాభిమానం చూసి ఓర్వలేకే పాఠం శెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు

## - మతిభ్రమించి మాట్లాడుతున్న సూర్యచంద్ర నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్..... గండేపల్లి మండల టిడిపి, జనసేన నాయకులు



కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 17 నేటి శుభోదయ :గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఆవరణలో గండేపల్లి మండలం తెలుగుదేశం, జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, నాయకంపల్లి, మల్లేపల్లి, గండేపల్లి సొసైటీ చైర్మన్ లు పాలకుర్తి ఆదినారాయణ, దిడ్డి చిన్న శ్రీను, కంటిపూడి సత్యనారాయణ, మురారి, ఉప్పలపాడు, తాళ్లూరు సర్పంచులు జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, ఎస్ వీరబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు సింగులూరి రాఘీద్ప్, గండేపల్లి, తాళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ, కోండ్రు అప్పలరాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం 318 కోట్ల రూపాయలతో మా నాయకుడు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే వార్వలేక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండలంలోని ప్రతి గ్రామంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి నాయకులు గ్రాంట్లుతో సహా వివరించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు, పేద ఆడబిడ్డలకు పెళ్ళికానుక రెండు కోట్ల రూపాయలు, 500 మందికి 80 లక్షల ఖర్చుపెట్టి మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పించి దాదాపు 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడానికి కృషి చేశారని జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ప్రజల్లో విపరీతమైన ప్రజా అభిమానం రావడంతో మొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవం 20,000 మంది బైకులతో ర్యాలీగా రావడం, ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో ఇర్రిపాకలో జరిగిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం లకు వేలాదిగా వచ్చి విజయవంతం చేయడం ఇవన్నీ చూసిన సూర్యచంద్ర డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని నీవు జనసేనలో ఉండగా దేశ విదేశాల్లో జన సైనికులు నుండి కోట్లాది రూపాయలు డొనేషన్ స్వీకరించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టావని ఇప్పుడు కూటమి పార్టీలను విమర్శిస్తున్నామని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని ఉంటే మంచిదని లేదంటే కూటమి కార్యకర్తలు నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుకూరి చౌదరి, కంటిపూడి రామారావు, పాలచర్ల సత్యనారాయణ, పైన్నీ వెంకటేశ్వరరావు, బొండా శీను బాబు, ఎంపీటీసీ శివ గోవిందు, నక్క వెంకటేష్, కట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలి

## - పెండింగ్ బోనస్ చెల్లించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డిఎఫ్ఓ కార్యాలయం వద్ద ధర్నా







చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): 2026 తునికాకు సేకరణ పనులు ప్రూనింగ్ ప్రారంభిం చాలని 2012 నుండి తునికాకు సేకరించిన కట్టలకు ప్రభుత్వం ప్రకటించిన బోనుసును కార్మికులకు చెల్లించాలని కోరుతూ సిపిఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతూరు ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగినది. బుధవారం నాడు చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి చింతూరు సెంటర్ మీదుగా కార్మికులను ప్రదర్శనగా ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం చేరుకోవడం జరిగిన కార్యాలయం వద్ద కార్మికులకు 2026 తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులు గ్రామాల్లో చేపట్టాలని పెండింగ్ బోనస్ ని చెల్లించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసినారు అనంతరం కార్యాలయం సూపరిండెంట్ గారికి తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించడం జరిగినది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ లో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ స్థానిక గిరిజన గిరిజనేతర పేదలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నదని ప్రభుత్వం తునికాకు సేకరణ పై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని దీని ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ఆదాయాన్ని నష్టపోతారని తక్షణమే టెండర్లను పూర్తి చేసి ప్రభుత్వం పనులు చేపట్టాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సహజ వనరులు కొండలు, గుట్టలు జల వనరులు ఇతర సహజ సంపదపై కార్పొరేట్ సంస్థలకు అధికారాన్ని ధారాధత్వం చేసేదానికి చట్టాలు మార్చి స్థానికంగా ఉన్న ఆదివాసి హక్కులను దెబ్బతీస్తాయి కానీ పేదలకు వెనుకబడినటువంటి వర్గాలకు న్యాయం చేసేటటువంటి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వాయిస్తున్నాయని అన్నారు అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న గ్రామాల ప్రజానీకానికి రోడ్లు విద్యుత్ సౌకర్యాలు మరియు త్రాగునీటి ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో లాంటి ఏర్పాటు చేయడానికి రిజర్వు ఫారెస్ట్ పేరుతో అడ్డు చెబుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నటువంటి విధానాలు ప్రభుత్వం వైపు నుంచి ఉన్నాయని తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ప్రభుత్వం 2012 నుంచి తునికాకు సేకరించినటువంటి కార్మికులకు బోనస్ రూపంలో రావలసిన 500 కోట్ల రూపాయలను చెల్లించకుండా తన ఖజానాల్లో నిలువ చేసుకొని కష్టపడిన కార్మికులకు అన్యాయం చేస్తుందని తక్షణమే పెండింగ్ బోనస్ ని విడుదల చేసి కార్మికులకు అందించాలని అన్నారు తునికాకు కట్ట రేటును ఐదు రూపాయలుగా ప్రకటించి కార్మికులకు కష్టానికి విలువ పెంచాలని ఈ ప్రాంతంలోని తునికాకు సేకరణ కార్మికులకు ప్రమాదం జరిగితే 20 లక్షల రూపాయలు చెల్లించే విధంగా ఫారెస్ట్ అధికారులకు తినుగాకు సేకరణ విధానాన్ని రూపొందించి కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు స్వయం చినబాబు, మండల నాయకులు పోడియం లక్ష్మణ్, చింతా రాంబాబు, కారం సుబ్బారావు, సవలం కన్నయ్య, పొదయం జానీ మొత్తం రాజయ్య కారం మనోజ్ రవ్వ జోగయ్య, రవ్వ బొజ్జయ్య, అడివి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న కొత్త సుధాకర్ ను పరామర్శించిన - తన్నీరు



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 18(బేతు రంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కొత్త సుధాకర్ అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు విజయవాడ రమేష్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకుని డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, తదితరులు పరామర్శించారు

# మైసన్నగూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం






జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 18 నేటి శుభోదయ : బుధవారం జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేట మరియు మైసన్న గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది సమావేశము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు మండల వ్యవసాయ అధికారి సీ పవన్ కుమార్ మరియు వెటర్నరీ డాక్టర్ భీమేష్ రావు హాజరవడం జరిగింది పొలం పిలుస్తుంది కార్యక్రమము ద్వారా రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల నుండి అందిస్తున్న నూతన సాంకేతిక వ్యవసాయ పద్ధతులు సాంకేతిక సమాచారం ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ రకాల పథకాలు గూర్చి తెలియజేయడం జరుగుతుందని తద్వారా రైతులు వ్యవసాయంలో ఇటువంటి సమాచారాన్ని వినియోగించుకొని ముఖ్యంగా ఖర్చును తగ్గించుకొని మంచి నాణ్యమైన దిగుబడులు ద్వారా నికర ఆదాయం పొందుతారని తెలియజేశారు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయంలో సాగు ఖర్చులు తగ్గించుకొని నాణ్యమైన మంచి దిగుబడులు సాధించాలని సూచించారు ప్రస్తుతం పంట నమోదు చేయడం జరుగుతుందని ప్రతి రైతు కూడా తప్పనిసరిగా వారి యొక్క సాగు చేస్తున్న పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు అదేవిధంగా ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని తద్వారా ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు రైతు సేవ కేంద్ర సిబ్బంది గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొనడం జరిగింది. రైతులకు ఆటవిడుపుగా కొన్ని ఆటలు కూడా ఆడించడం జరిగింది

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## - 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలి
## - హాస్పటల్లో వైద్యానికి లంచం అడిగితే కఠిన చర్యలు.
## -రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి



నూజివీడు/ నేటి శుభోదయ/ ఫిబ్రవరి:18 : నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరియు నూజివీడు ఏరియా ఆసుపత్రిలోని డాక్టర్లు ఇతర సిబ్బంది పని తీరుపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన నివేదిక పై సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నూజివీడు నియోజకవర్గములోని నూజివీడు పట్టణ ఏరియా ఆసుపత్రిలోని డాక్టర్ల పనితీరు, మరియు డాక్టర్లు అందుబాటులో వుండకపోవడం, ఇతర వైద్య సేవలకు లంచం అడగడం, వసతులు, శానిటేషన్, ఆహార మెనోలోని, టాయిలెట్స్, మరియు ఇతర వసతుల సౌకర్యాలు పనితీరు,63శాతం బాగోలేదు అని పూర్తిగా అద్వానంగా ఉందని అధికారుల పనితీరుపై మంత్రి పార్ధసారదధి ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లాలో మిగిలిన నియోజక వర్గాల్లో పనితీరు 70 నుండి 80 శాతం మెరుగ్గా ఉండగా, నూజివీడులో కొంత శాతం మాత్రమే పనితీరు మెరుగ్గా ఉందని నివేదికలో రావడంతో మండిపడ్డ మంత్రి, ఒక నెలలో పని తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్పటల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోయినా,వైద్యసేవలు, శానిటేషన్ మెరుగుపడక పోయిన సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేస్తానని మండిపడ్డారు. పనితీరుపై జిల్లా అధికారులతో మాట్లాడి పనితీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేస్తానని హెచ్చరించిన మంత్రివర్యులు, ఇతర అధికారులు జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేసి బాధితులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు.ప్రతి రోజు హాస్పటల్లో అందించే ఆహారం, ఇతర సౌకర్యాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్, మరియు, జిల్లా అధికారులకు కార్యాలయ సిబ్బందికి తెలియజేయాలని మంత్రి పార్ధసారథి ఆదేశించారు అవును అవును.డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వైద్యానికి ఇతర సేవలకు లంచం అడిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మందులు నిరంతరం అందుబాటులో ఉండాలని కొరత వస్తే ఏదైనా సిబ్బంది కొరత,ఇతర సౌకర్యాలు కొరత వస్తే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే ప్రభుత్వం తో చర్చించి తక్షణమే ఏర్పాటు చేస్తానని తెలిపారు. సి, సి, కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసరాల గోడల పై లంచం తీసుకుంటే నేరం అని కఠిన చర్యలు తప్పవని పలు హెచ్చరికలు మొబైల్ నెంబరుతో సహా ముద్రించాలని అదేదించారు. మరియు మందుల షాపు నందు సి, సి,కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేదించారు. సడన్ విజిట్ కి వస్తానని వచ్చే సమయానికి పనితీరు మెరుగ్గా లేక పోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీక్ అగ్నికి ఆహుతైన హోటల్



(నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 18 ఎన్టీఆర్ జిల్లా తిరువూరు స్థానిక పట్టణంలో రాజుపేటలో కల పశువుల సంతలోని ఓ చిరు వ్యాపారి హోటల్లో ఈ దుర్ఘటన జరిగింది హోటల్ లోని సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి సుమారు లక్ష రూపాయలు పైగా ఆస్తి నష్టం సంభవించిందని భాదితులు వాపోయారు రెక్కాడితే గానీ డొక్కాడని హోటల్ యజమాని కుమారి ఈ అనూహ్య ఘటనతో తీవ్రంగా నష్టపోయి ,కట్టు బట్టలతో మిగలటం సంతలోని పశువుల క్రయ,విక్రయ దారులను తీవ్రంగా కలసి వేసింది ఈ ప్రమాద ఘటనలో అదృష్ట వశాత్తు ఎవ్వరూ గాయపడక పోవటం అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి అదుపు చేశారు.

# సుబాబుల్ ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి



ఎన్టీఆర్ జిల్లా,వత్సవాయి, ఫిబ్రవరి 18,(బేతు రంగా, నేటి శుభోదయ) : వత్సవాయి గ్రామ శివారులో సుబాబుల్ కర్ర లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాక్ బోల్తా అదుపుతప్పి పొలం లోనికి దూసుకు వెళ్లిన ట్రాక్టర్ సుబాబుల్ కర్ర మీదపడి ఊపిరి నలపాక అక్కడక్కడే యువకుడు మృతి స్థానికులు సమాచారం మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

# రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**ప్రజల కష్టాల సమయంలో గోపి చేసే సహాయం మరువలేనిది ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే.**




బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 18 : విజయవాడ మణిపాల్ హాస్పటల్ లో బాల కోటయ్య అనే వ్యక్తికీ హాట్ సర్జరీ కి అత్య అవసరం అయిన ఏ పాజిటివ్ బ్లడ్ ను మణిపాల్ హాస్పటల్ కి వెళ్లి రక్తదానం చేసిన బండ్రెడ్డి గోపి

# మహిళా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర 23వ రోజు డ్రగ్స్ పై దండయాత్ర



( నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి: ఫిబ్రవరి 18 తిరువూరు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలో డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ చేపట్టిన మహిళ పోలీసులకు తోటమూల గ్రామంలో ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, ఏయంసి చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత వీరారెడ్డి గంపలగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మానుకోండ రామ కృష్ణ తోటమూల సెంటర్లో విద్యార్థులతో కలసి నిర్వహించిన మానవహారం డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అధికారులు ఏసీపీ వై. ప్రసాదరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరిబాబు,ఎమ్మార్వో రాజేశ్వరి, ఎస్సై అనిల్, సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కొత్తపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## ఏవో మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

జమ్మలమడుగు ఫిబ్రవరి18(నేటి శుభోదయ న్యూస్) :ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మద్దతు ధరకు కందులు,శనగలు అమ్ముకోవడానికి రైతు సేవా కేంద్రంలో రైతులు సి యమ్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి,కందుల క్వింటాలుకు 8000,శనగలు క్వింటాల్ కు 5875 చొప్పున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుంది అని తెలిపారు.కావున శనగలు,కందులు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు అమ్ముకునే రైతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి,పంట నమోదు అయిన రైతులకు మాత్రమే అమ్ముకోవడానికి వీలు కలుగుతుంది,రైతులు ఎపి యఫ్ ఆర్ పోర్టల్ లో విశిష్ట సంఖ్య గుర్తింపు కొరకు నమోదు చేయించుకోవాలి అన్నారు.తదుపరి గ్రామ సర్పంచ్ ఆర్.అరుణమ్మ చేతుల మీదుగా యూరియా వాడకం కు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించి యూరియా వాడకం పైన అవగాహన కల్పించారు.రైతులు ప్రతి ఒక్కరూ వ్యవసాయ శాఖ పథకాల గురించి అవగాహన పొంది లబ్ది పొందాలి,పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంట నమోదు,ఈ కేవైసీ గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుచరిత, రైతులు పాల్గొన్నారు.

# నూజివీడు అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ఉంచాలి కలెక్టర్ కె. వెట్రిసెల్వి







ఏలూరు జిల్లా నూజివీడు ఫిబ్రవరి 18 కోసనం ప్రేమకిరణ్ నేటి శుభోదయ : నూజివీడు డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందు నిలిపేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న కు చెప్పారు బుధవారం నూజివీడు నియోజకవర్గంలోని వలు కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ తో పలు అంశాలను కలెక్టర్ చర్చించారు ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యా వైద్యంతో పాటు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపు ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్యులకు మెరుగైన వైద్య సౌకర్యాలు వసతి గృహాల నిర్వహణ వివిధ ప్రభుత్వ పథకాలు అమలు ప్రజా సమస్యల పరిష్కారం తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు పాఠశాలలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సిబ్బందిలో జవాబుదారీతనం పెంచాలన్నారు ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలని కలెక్టర్ చెప్పారు

# జాతీయ స్థాయిలో 18 పథకాలు!..

## ఆదివాసీబిడ్డ అద్భుత ప్రతిభ!..








వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(నేటి శుభోదయ ప్రతినిధి)నిరుపేద కుటుంబం,ఆదివాసీ ముద్దుబిడ్డ ఏజెన్సీ కురుగ్రామంలో పుట్టింది.రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం.జాతీయస్థాయిలో 18 బెస్ట్ గోల్డ్ మెడల్స్ సాధించిన కుంజా రజిత,గెలుపేలక్ష్యంగా భారతదేశ కీర్తినినలుదిక్కులా కీర్తింపజేసే విధంగా!చరిత్రకెక్కింది.2028 లో జరిగే ఒలింపిక్స్ కి మన భారతదేశం తరుపున (ఆడేందుకు)పరుగేట్టేందుకు సిద్ధమౌతుంది.ఇంతకీ కుంజా రజిత,ఎవరంటే పోలవరం జిల్లా కూనవరం మండలం,రామచంద్రాపురంలో మారుమూల కురు గ్రామంలో పుట్టింది.మండల స్థాయిలోంచి జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో, ఆతర్వాత జాతీయ స్థాయిలో400 మీటర్ల పరుగుపందెంలో “గోల్డ్ మెడల్”సాధించి మన్యం సత్తా చాటింది.కోచ్ లేదు,కాళ్లకు షూస్ లేవు,సరైన ట్రైనింగ్ లేదు.కనీసం ప్రాక్టీసు చేసేందుకు ఆఊరిలో ఆట స్థలం కూడా లేదు.ఎవరి సపోర్టు లేదు,అయినా ఏదోచేయాలి ఏదోసాధించాలనే ఒకతపన నేడుజాతీయస్థాయిలో అద్భుతమైన గుర్తింపుతెచ్చిపెట్టింది.తననుతానే తీర్చిదిద్దుకుంది.పట్టుదల క్రమశిక్షణతో మక్కువతో పరిగెత్తింది.నేడునలుదిక్కులా తన గురించి మాట్లాడు కునే స్థాయికి చేరుకుంది.జాతీయస్థాయిలో పంగారు పథకం సాధించి చాంపియన్ గా నిలబడేందుకు దృఢసంకల్పంతో ముందుకు సాగుతోంది.తండ్రి మరణంతో కొద్దిగా ఆలోచనలో పడ్డా? దుఃఖాన్ని దిగమింగుకొని దేశం కోసంపోరాడుతోంది.అడవిలో పుట్టిన కుంజారజిత,అంతర్జాతీయస్థాయిలో ఆదివాసీసమాజానికి మంచిపేరుప్రతిష్టలు తీసుకువచ్చింది.మన కుంజా రజిత,నిన్ను తీర్చిదిద్దిన నీ గురువులకు నీవు సాధించిన సాధించే విజయాలే నీకు మార్గదర్శకాలు అవుతున్నాయని ఆశిస్తు!ఆల్ ది బెస్ట్,రజిత గాడ్ బ్లెస్స్ యు నీఈ జర్నీ వెనుక ఏజెన్సీవాసుల ఎప్పుడుఅండగా ఉంటాయి.!...

# పేదప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : ఎమ్మెల్యేకొలికపూడి



( నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి : తిరువూరు ఫిబ్రవరి 18 ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీ సమావేశంలో గౌరవ శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గత సంవత్సన్నర కాలంలో జరుగుతున్న అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ( ఎం ఎస్ ఎమ్ ఈ )పార్కులు అలాగే తిరువూరు నియోజకవర్గంలో లెదర్ పార్క్ ఏర్పాటు చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా త్వరగతిన భూసేకరణ చేసి లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు. తిరువూరు పట్టణం పక్కనే ఉన్న రామన్నపాలెం గ్రామంలో జమీందారీ వ్యవస్థ రద్దు అవ్వడంతో వారి వద్ద నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వందలాది ఎకరాల భూమిని సమగ్ర సర్వే చేసి వాటిని తిరువూరు పరిసర ప్రాంతాల్లోని పేద ప్రజలకు నివాస స్థలాలుగా కేటాయించాలని కోరిన గౌరవ శాసనసభ్యులు. అలాగే నియోజకవర్గ పరిధిలో చాలా ప్రాంతాలలో నివాస గృహాల భూములను 22ఖలో కలపటం జరిగింది, వాటిని కూడా వీలైనంత త్వరగా 22ఖ నుండి విముక్తి చేసి పేదలకు మేలు చేసే కార్యక్రమంలోసహకరించవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు











# ఉత్తమ సేవలకు రోటరీ పురస్కారాలు

బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 18 :విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు మంగళవారం రాత్రి రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ సారథ్యంలో రోటరీ సేవా పురస్కారాలను 3150 రోటరీ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య చేతులు మీదుగా రోటరీ సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఏ.వి.వి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న యడ్ల సత్యవతిని, బేతనీకాలనీ సచివాలయం నందు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మేక సుబ్బారావును, దగ్గుమల్లీ వారిపాలెం లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న జీ వెంకటరమణను, పోస్టల్ అసిస్టెంట్ గా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న బత్తుల నాగేశ్వరరావును, ఉత్తమ పోస్ట్ ఉమెన్ గా అందరి మన్నలను పొందుతున్న జి నాగజ్యోతి లను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి, రోటరీ సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, ఒకేషనల్ అవార్డ్స్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు, రోటరీ సీనియర్ సభ్యులు హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, రమేష్ బాబు, ఉపేంద్ర గుప్తా, జిట్టా శ్రీనివాసరావు, ఖాసిం, జెవి కృష్ణారావు, కొల్లా శ్రీనివాసరావు, తోట కృష్ణ, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే ప్రతి పథకాలను ప్రజలకు తెలియచేయాలి

## - తెలుగుదేశం పార్టీ నాయకులు





గన్నవరం, ఫిబ్రవరి 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సారథ్యంలో గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం దంతగుంట్ల గ్రామం లో బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులు దయల రాజేశ్వర రావు సారథ్యం లో దంతగుంట్ల, కాకులపాడు గ్రామాలలో పలు పోలింగ్ సరళి పై చేర్చాకార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామా ప్రసాద్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ రాజేష్ దంతగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు గగవాలి సత్యనారాయణ, చెను బోయిన బేరయ్య, జాస్తి భూపతి, కాళీ రమేష్ పలువురు పార్టీ నాయకులు పాల్గొని వివిధ అంశాలపై మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వారికి తెలియపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా అందరూ కష్టపడి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# ఫిబ్రవరి23,24తేదీలలో!.. నిరాహారదీక్ష!..

**- బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి!..**
**- వేతనాలు పెంపు, మినీ సెంటర్ల మార్పుపై డిమాండ్!..**



వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(నేటి శుభోదయ ప్రతినిధి) అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల చిరకాలడిమాండ్ల సాధన కోసం మండలంలో పోరాటంమళ్ళీ మొదలుకానుందని,ఫిబ్రవరి 23,24,తేదీలలో కూనవరం ఐ.సీ.డీ.ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద రెండు రోజుల పాటు "నిరహారదీక్ష" చేపట్టనున్నట్లు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జిల్లా సి.ఐ.టి.యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి,స్పష్టంచేశారు. బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఫిబ్రవరి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్లు ప్రభుత్వానికి విన్నవించాయి. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం,సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు పేర్కొన్నారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ26,000/- ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా గౌరవవేతనాన్ని సవరించాలని కోరారు.మినీ సెంటర్ల అప్‌గ్రేడేషన్ పెండింగ్‌లో ఉన్న 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి వెంటనే ప్రక్రియపూర్తి చేయాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించాలని,అలాగే, వేతనంతోకూడిన మెడికల్ లీవ్ సౌకర్యంకల్పించాలి.సంక్షేమ పథకాలు అర్బన్,రూరల్ అనే తేడా లేకుండా అంగన్వాడీలందరికీ ప్రభుత్వసంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సూచించారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్ట గైడ్‌లైన్స్ తేవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని.మేనెలఅంతా వేసవిసెలవులు ఇచ్చేలా తక్షణమే జీ.ఓవిడుదల చేయాలని డిమాండ్ చేశారు.?అంగన్వాడీ కేంద్రాలనుబలోపేతంచేసేదిశగా 5 ఏళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీల్లోనే ఉండేలా జీ.ఓ ఇవ్వాలనికోరారు.?లబ్ధిదారులకు ఇచ్చేబియ్యం,ఆయిల్,కందిపప్పు పరిమాణాన్నిపెంచాలని,ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను సవరించాలని,కేంద్రాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని,ప్రీ-స్కూల్ పిల్లలకు సాయంత్రంపూట స్నాక్స్ అందించడంతోపాటు,వారికికూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలసేవలను గుర్తించి,ఈబడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలోతమ పోరాటాన్నిఉధృతం చేస్తామని" అంగన్వాడీ సంఘాలప్రతినిధులు స్పష్టం చేశారు.

# జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు ఏకమవ్వాలి

**- ఎ. పి. ఎం. పి. ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్**
**- మార్చి 31 కల్లా జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించకుంటే అన్ని సంఘాల మద్దతు కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తా**



గుడివాడ, ఫిబ్రవరి 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జర్నలిస్టుల సమస్యలపై అన్ని సంఘాలు ఒక్కటై పోరాటానికి ముందుకు రావాలని ఎ. పి. ఎం. పి. ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక కృష్ణజ్యోతి కార్యాలయంలో శ్రీరామ్ యాదవ్ 60వ జన్మదినోత్సవ వేడుకల్లో మాట్లాడారు. సంఘాలు అన్ని కలసి జట్టుగా ఉంటే సాధించలేనిది లేదన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాను అన్ని సంఘాలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు. జర్నలిస్టుల అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం ఏడాదికో జీ. ఓ. మార్చుకుంటూ పోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అలాగే పెన్షన్ లు కూడా ఇస్తుందని, కనీసం ప్రభుత్వానికి ప్రజలకు వారదులైన జర్నలిస్టులకు కనీసం ఇల్లాస్థలాలు ఏర్పాటు చేయడంలో కూడా తాత్సారం చేస్తున్నారన్నారు. పెద్ద వయసు ఉన్న వెటర్న్ జర్నలిస్ట్ లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మార్చి 31 తేదీకల్లా జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ ఒకటో తేదీన విజయవాడలో అన్ని సంఘాల మద్దతుతో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు.

# మూళ్లూరులో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ





కూనవరం:- ఫిబ్రవరి18: (నేటి శుభోదయం ) మండలంలోని ?పెద్దార్కూర్ ఎంపీటీసీ పరిధిలోని మూళ్లూరు గ్రామంలో మురికి నీరు మరియు వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు పడ్డాయి. గతంలో వరదల వల్ల రోడ్డు కోతకు గురై తీవ్రంగా దెబ్బతింటున్న విషయాన్ని గ్రామస్తులు ప్రజాప్రతినిధులదృష్టికి తీసుకురావడంతో, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఎంపీటీసీ నిధులు మరియు కూటూరు గ్రామ పంచాయితీ నిధులతో చేపట్టిన ఈ రిటర్నింగ్ వాల్ పనులకు స్థానిక ఎంపీటీసీ అమ్మాజి, సర్పంచ్ వెంకమ్మ బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "గతంలో వరదలు వచ్చినప్పుడు నీటి ఉధృతికి రోడ్డు భారీగా కోతకు గురై రాకపోకలకు ఇబ్బందిగా మారేది. ఈ రిటర్నింగ్ వాల్ నిర్మాణం పూర్తి అయితే రోడ్డు పటిష్టంగా ఉండటమే కాకుండా, గ్రామస్థులకు వరద ముప్పు నుంచి ఉపశమనం కలుగుతుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ మేకల నాగేశ్వరావు, సర్పంచ్ నాగమణి, సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, పాయం సత్యనారాయణ, వార్డు మెంబర్లు సోడె నాగేశ్వరావు, బొడ్డు కాంతమ్మ, తుంగల కన్నారావు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు శీలం బ్రహ్మయ్య, పిచ్చయ్య, సి.హెచ్. రవి తదితరులు పాల్గొని పనులను పర్యవేక్షించారు

# ప్రజలపక్షాన గళమెత్తాలి!... ప్రజానాట్యమండలి పిలుపు!...








వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(నేటి శుభోదయ ప్రతినిధి) అణగారినవర్గాల సమస్యలపై, సామాజిక అన్యాయాలపైకళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరచడమే ప్రజానాట్యమండలి ప్రధాన లక్ష్యమని సంఘంనేతలు ఉద్ఘాటించారు.బుధవారం వరరామచంద్రాపురం,మండలంలోని అడివివెంకన్నగూడెం అమరజీవి కె పెంచలయ్య,నగర్ లో ప్రజానాట్యమండలి ప్రథమ మండల మహాసభనిర్వహించడం జరిగింది.ముందుగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్ సుబ్బారావు, జెండాఆవిష్కరించారు.తదుపరి యు.టి.ఎఫ్,సీనియర్ నాయకులు సున్నం రాజులు,ఆదివాసి గిరిజన సంఘంజిల్లానాయకులు పులి సంతోష్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఐ.వి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయనమాట్లాడుతూ సామాజిక పరిస్థితులు మరియు సాంస్కృతిక ఉద్యమాలఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఈక్రింది తీర్మానాలను ఆమోదించారు.ప్రజాసమస్యలపై పోరాటం పెరుగుతున్న ధరలు, నిరుద్యోగంమరియు సామాజిక వివక్షపైపాటలు,నాటకాలు మరియు యువతను చెడు వ్యసనాలకి దూరంచేయటం ప్రదర్శనల ద్వారాప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామన్నారు.

? గ్రామస్థాయినుంచి కళాకారులను ఏకంచేసి,అంతరించిపోతున్న జానపద కళారూపాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.యువతకు అభ్యుదయ భావజాలంపై అవగాహన కల్పించేందుకు, సాంస్కృతిక రంగంలోమెలకువలు నేర్పేందుకు వేసవిశిక్షణ శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వతీరును ఎండగట్టేలా 'ప్రజాచైతన్యయాత్రలు' చేపట్టనున్నట్లు ప్రకటించారు.కళ అనేది కేవలంవినోదం కోసంకాదని,సమాజ మార్పుకోసం ఒక ఆయుధంలా పనిచేయాలని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో కమిటీలనుబలోపేతం చేయాలని, చైతన్యగీతాలాపనతో ప్రజల్లోకి వెళ్లాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.?ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధి ఎం.పి.పి కారం లక్ష్మి, గిరిజన సంఘం మండల నాయకులు కారం సుందరయ్య, సి.పి.ఎం, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, సుధీర్,రాజు,సి.ఐ.టి.యు మండల కన్వీనర్ గొర్రె రాజు, ఐద్వా నాయకురాలు మాజీ సర్పంచ్ కుంజా నాగిరెడ్డి, ప్రజానాట్యమండలి కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన







బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 18 : ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ మరియు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిలకు డ్రగ్స్, సైబర్ క్రైమ్,గంజాయి లాంటి మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల క్రైమ్ డిఎస్పి మరియు బాపట్ల ఇన్చార్జి డిఎస్పి జగదీష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ .. నేటితరం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థి దశలోనే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. చిన్న వయస్సులోనే మాదకద్రవయ్యలపై అవగాహన కలిగి వాటికీ దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి వంటి తుసుకుంటే మీ జీవితాలపై ప్రభావం చూపుతుంది అ తరువాత మీ జీవితం నాశనం అవుతుంది. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన విద్యార్థి దశలోనే మత్తుకు బానిసై మీరు చేరుకోవలసిన లక్ష్యం చేజారిపోతుందని మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ గంజాయి సేవిస్తే 1972 కి కాల్ చేయాలనీ మీ వివరాలు గొప్యంగా ఉంచుతామని విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఈగల్ టీం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యంరాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు

**అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



( నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి : తిరువూరు ఫిబ్రవరి 18 ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశా మరియు తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు. సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందన్నారు. సూక్ష్మ సేద్యం వల్ల ఎకరా మొక్కజొన్నకు దాదాపు ఏడు క్వింటాళ్ల మేర అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటగా మొక్కజొన్న సాగుకు ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ (జీవీఏ)లో వృద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, ఉద్యానశాఖ అధికారి నరేంద్ర కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ రంగారావు, సూక్ష్మ సేద్య పథకం జిల్లా కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడమే నా లక్ష్యం ఎమ్మెల్యే కొలికపూడి



(నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 18 ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం స్థానిక పట్టణంలో ఈరోజు తిరువూరు,రాజవరం మధ్య 15 కిలోమీటర్ల మేర 7.8 కోట్లు నిధులతో నూతనంగా నిర్మించనున్న =ఒడీ రోడ్డుకు భూమి పూజ చేసిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గతంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులను కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తోందని, త్వరలో పెండింగ్ రోడ్లు అన్నింటిని కూటమి ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తామని తెలియజేసిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడమే నా ప్రధాన లక్ష్యమని తెలిపిన గౌరవ శాసనసభ్యులు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రోడ్లు పటిష్టంగా ఉండాలని, మంజూరు అయినటువంటి రోడ్ల నిర్మాణం త్వరగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన గౌరవ శాసనసభ్యులు. తిరువూరు నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, రోడ్ల భవనాల శాఖ గౌరవ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో =ఒడీ అధికారులు, కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లె ఘటనను తీవ్రంగా ఖండించిన పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




కడప, చిన్నచౌక్, ఫిబ్రవరి-18-(నేటి శుభోదయ న్యూస్) : అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణ పరిధిలోని నీరుగట్టువారిపల్లి/ కాట్లాటపల్లి ప్రాంతంలో జరిగిన బాలికపై లైంగిక దాడి--హత్య ఘటనపై పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న తీవ్ర ఆవేదన మరియు ఆగ్రహం వ్యక్తంచేశారు.రాయచోటిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన దుర్ఘటనకు సంబంధించిన పత్రికాప్రకటన విడుదల చేశారు. ఈ ఘటన మహిళలు, బాలికల భద్రతపై ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి కనీసం 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుటుంబానికి మానసిక పరామర్శ (కౌన్సెలింగ్) సేవలు అందించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల రక్షణకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి, గ్రామాలు--పట్టణాల్లో రాత్రి పహారా బలోపేతం చేయాలని సూచించారు. విద్యాసంస్థలు, కాలనీలు, సున్నిత ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి, మహిళా హెల్ప్‌లైన్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.పోలీసుల నిర్లక్ష్యం ఎక్కడైనా ఉంటే సంబంధిత అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శాంతి సామరస్యంతో కలిసి మెలిసి రంజాన్ మాసం జరుపుకోవాలి

## పీస్ కమిటీ సమావేశంలో టూ టౌన్ సీ ఐ



కడప ఫిబ్రవరి 18 (నేటి శుభోదయ న్యూస్): కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి ఏ.వెంకటేశ్వర్లు సూచనల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కడప టూ టౌన్ సి ఐ జి. ప్రసాదరావు, ఎస్ఐ రఫీ ముస్లిం, హిందూ పెద్దలతో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.సిఐ జి.ప్రసాద్ రావు మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసం లో అందరూ కలిసి మెలిసి సమైక్యత సద్భావనతో రంజాన్ మాసం జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా తగు సూచనలు జాగ్రత్తలు చెప్పారు.

# ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి.ఫిబ్రవరి18(నేటి శుభోదయ న్యూస్) అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఎంపీ కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని కేక్ కటింగ్ చేయించి సీఎం రమేష్ సోదరుడు విజయ్ నాగ జగదీష్ కేక్ ను తినిపించారు.అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన తర్వాత పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనకాపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని అనకాపల్లికి వన్నె తెచ్చే విధంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా అనకాపల్లి జిల్లాకి పారిశ్రామికంగా గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్,నక్కపల్లి దగ్గర ఆర్సిలర్ నిప్పన్ ఉక్కు కర్మాగారం బల్క్ డ్రగ్ అచ్యుతాపురం సెజ్ లో అనేక పరిశ్రమలు రాబోతున్నాయని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చే రెండు సంవత్సరాల్లో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి దిశగా ఉండేందుకు సీఎం రమేష్ పార్లమెంట్ సభ్యులు కృషి, ఉంటుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారపు రెడ్డి పరమేష్ పొన్నగంటి అప్పారావు దాడి రత్నాకర్ మల్ల సురేంద్ర మల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న కృష్ణాయపాలెంలో భారీ సేంద్రియ మేళా

**-రైతులు, వినియోగదారులకు అవగాహన, శిక్షణ సదస్సులు**

**-సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్ల ఏర్పాటు**

**-ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, ఫిబ్రవరి 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఈ నెల 21న ఎ.కొండూరు మండలం కృష్ణాయపాలెం మామిడి తోటలో భారీస్థాయిలో జిల్లా స్థాయి సేంద్రియ మేళానిర్వహించనున్నామని ఎన్. టి. ఆర్.ఈ కార్యక్రమానికి రైతులు, వినియోగదారులు, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ సంస్థలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతు--నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు మేధోమథనానికి అవకాశముంటుందన్నారు. పంటల సాగులో ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పొలంలో సేంద్రియ



కర్బనాన్ని పెంచుకోవాలని.. ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించనున్నామని.. సేంద్రియ మేళా సందర్భంగా ఆదర్శ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీవోఎస్), ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారిని సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**విజయవాడలో 22న ప్రకృతి వ్యవసాయ మేళా:**

ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రైతులు పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మార్కెట్ కల్పించేందుకు మార్కెటింగ్ లింకేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎంవోయూలపై అవగాహనతో పాటు అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ఈ-కామర్స్ సంస్థలు, బిగ్ బాస్కెట్ వంటి సంస్థలు కూడా పాల్గొంటాయని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి, రైతుల ఆదాయాభివృద్ధికి తోడ్పడే విధంగా ఈ వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

# ఇంటర్ పరీక్షలను పగడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు




మదనపల్లె ఫిబ్రవరి 18, (నేటి శుభోదయ న్యూస్) : ఇంటర్ మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు, తప్పిదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభమై 24 మార్చి వరకు జరుగుతాయని డిఆర్ఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు జరుగుతాయని చెప్పారు. మొదటి సంవత్సర పరీక్షలకు 14,607 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,328 మంది బ్యాక్ లాగ్ 615 మంది మొత్తం 28,550 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిది గంటలకల్లా చేరుకొని విధంగా చూడాలని, పరీక్ష సమయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు. ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750 కు తెలియజేయవచ్చునని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, జిరాక్స్ షాపులను మూసి వేయాలని చెప్పారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగ కుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతుల కల్పనను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య, పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య, పోస్టల్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ ఉత్తన్న, మున్సిపల్ శాఖ డి వై ఈఈ పి శ్రావణి, డిపిఎమ్ఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎం. వి. ఆర్. రెడ్డి, ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారిని నీలిమ లు పాల్గొన్నారు.

# నింగి నుండి... అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా

కడప ఫిబ్రవరి 18(నేటి శుభోదయ న్యూస్) :గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు ఆధ్వర్యంలో కడప నగరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శనివారం, మార్కెట్ యార్డ్, అల్మాస్ పేట,వక్కల పేట,సంగం పేట, బిస్మిల్లా నగర్, గౌస్ నగర్,రిజ్వా మసీదు, సాయి పేట, నకాష్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు

# సినిమా న్యూస్





## మస్ కా దాస్ మరో సాహసం చేస్తున్నాడా?

మస్ కా దాస్‌గా ఏరు తెచ్చుకున్న విశ్వక్ సేన్ గత కొంత కాలంగా తన పట్టుని కోల్పోయి వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటున్నాడు. తాను డైరెక్ట్ చేసి నటించిన -దాస్ కా ధమ్కీ-తరువాత విశ్వక్ హిట్టు మాట విని దాదాపు మూడేళ్లవుతోంది. మధ్యలో -గామి- ఆకట్టుకున్నా తన మార్కు సినిమా కాకపోవడంతో అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. వారి కోసం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాఖీ చేసినా ఫలితం లేకుండా పోయింది. లేడీ గెటప్ ధరించి ఫస్ట్ టైమ్ ప్రయోగం చేయాలని ప్రయత్నించినా నో యూజ్. ఇవన్నీ పక్కన పెట్టి కామెడీ డ్రామాతో ఆకట్టుకోవాలని -జాతిరత్నాలు- డైరెక్టర్ అనుదీప్ కెవీతో కలిసి చేసిన -ఫంకీ- ఫస్ట్ రోజే డిజాస్టర్ టాక్ సొంతం చేసుకుని షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో విశ్వక్‌సేన్ తీసుకున్న తాజా నిర్ణయం అభిమానులతో పాటు ఇండస్ట్రీ వర్గాలని, సామాన్య ఆడియన్స్‌ని షాక్‌కు గురి చేస్తోంది. ప్రస్తుతం లెగసీ, కల్ట్ సినిమాల్లో నటిస్తున్న విశ్వక్‌సేన్ తన తదుపరి మూవీని యువ సుధా ఆర్ట్స్ బ్యానర్‌లో చేయబోతున్నాడు. దీనికి రజత్ రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నాడు. రజత్ రవిశంకర్ కోలీవుడ్ డైరెక్టర్. దాదాపు ఏడేళ్ల క్రితం కార్తి, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా -దేవ్- మూవీని రూపొందించాడు. ఇది కార్తి కేరీర్‌లోనే అత్యంత భారీ డిజాస్టర్ మూవీగా నిలిచి షాక్ ఇచ్చింది. దీంతో డైరెక్టర్‌గా రజత్ రవిశంకర్‌కు ఏడేళ్లు విరామం తీసుకోవాల్సి వచ్చింది.కార్తీ లాంటి ప్రామిసింగ్ హీరోకే భారీ డిజాస్టర్ ఇచ్చిన ఈ దర్శకుడితో ఇప్పుడు విశ్వక్‌సేన్ కలిసి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అందరిని షాక్‌కు గురి చేస్తోంది. అయితే గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని రజత్ రవిశంకర్ ఈసారి పక్కా స్క్రిప్ట్‌తో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. యువ సుధా ఆర్ట్స్ ఎన్టీఆర్ -దేవర- మూవీతో నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన విషయం తెలిసిందే. త్వరలో -దేవర- సీక్వెల్‌ని కూడా పట్టాలెక్కించ డానికి రెడీ అవుతోంది. మరి కొన్ని భారీ సినిమాలు చర్చలు దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో విశ్వక్‌సేన్, రజత్ రవిశంకర్ కాంబినేషన్‌లో ఓ క్రేజీ సినిమాకు శ్రీకారం చుడుతోంది. ప్రతిష్టాత్మక చిత్రాల సంస్థగా పేరు తెచ్చుకున్న యువ సుధా ఆర్ట్స్ విశ్వక్‌సేన్ మూవీని ప్రతిష్టాత్మకంగా తీసుకుని భారీ స్థాయిలో నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ మూవీతో విశ్వక్‌తో పాటు తనకు తిరుగులేని సక్సెస్‌ని రజత్ రవిశంకర్ సొంతం చేసుకుంటాడా? అన్ని వేచి చూడాల్సిందే.



## సత్తా చాటుతున్న తెలుగమ్మాయిలు.. వారికి చెక్ పెట్టనున్నారా?


సాధారణంగా సొంత ఇండస్ట్రీలో అవకాశాలు రాకపోతే పక్క భాషా ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్న హీరోయిన్స్ చాలామంది ఉన్నారు. ఇక మిగతా భాషల హీరోయిన్స్ గురించి కాస్త పక్కన పెడితే..ముఖ్యంగా తెలుగు హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగమ్మాయిలు డిమాండ్ చేస్తారని దర్శక నిర్మాతలు కామెంట్లు చేస్తుంటే.. అసలు తెలుగమ్మాయిలకు అవకాశాలే ఇవ్వడం లేదని మరికొంతమంది తమ అభిప్రాయాలుగా చెప్పుకొస్తున్నారు. కానీ కంటెంట్ మనలో ఉంటే తెలుగు, తమిళ్ అని తేడా లేకుండా ప్రజలు ఆదరిస్తారు అని నిరూపిస్తున్నారు ఈమధ్యకాలపు యువ హీరోయిన్లు. నిజానికి తెలుగమ్మాయిలు గ్లామర్ షో చేయడానికి వెనుకడుగు వేస్తున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల హీరోయిన్లు తెలుగులో సత్తా చాటుతూ దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సహజ నటనతో పాపులారిటీ దక్కించుకోవడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఒకవైపు తమ అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూనే.. మరొకవైపు గ్లామర్ షో చేయడానికి కూడా ముందుకు వస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత యూట్యూబ్ లో షార్ట్ ఫిలిమ్స్ చేస్తూ పేరు దక్కించుకుంది.'ఓ బేబీ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లాంటి సెలబ్రిటీల చేత తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు.. ఇక వైష్ణవి ని చూసి తెలుగు ఇండస్ట్రీలోకి అమ్మాయిలు వస్తారు అని అనిపించేలా చేసింది . నిజానికి తెలుగమ్మాయిలు గ్లామర్ షో చేయడానికి వెనుకడుగు వేస్తున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల హీరోయిన్లు తెలుగులో సత్తా చాటుతూ దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సహజ నటనతో పాపులారిటీ దక్కించుకోవడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఒకవైపు తమ అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూనే.. మరొకవైపు గ్లామర్ షో చేయడానికి కూడా ముందుకు వస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత యూట్యూబ్ లో షార్ట్ ఫిలిమ్స్ చేస్తూ పేరు దక్కించుకుంది.'ఓ బేబీ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లాంటి సెలబ్రిటీల చేత తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు.. ఇక వైష్ణవి ని చూసి తెలుగు ఇండస్ట్రీలోకి అమ్మాయిలు వస్తారు అని అనిపించేలా చేసింది . ఆ తర్వాత వచ్చిన అమ్మాయి శివాని నాగారం.'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన శివాని 'లిటిల్ హార్ట్స్ ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. అమాయకత్వపు నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ప్రస్తుతం 'హే భగవాన్' అంటూ మరోసారి ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టడానికి సిద్ధమయ్యింది ఈ వయ్యారి. ఇకపోతే తమ నటనతో పాటు గ్లామర్ తో కూడా పిచ్చెక్కించేస్తోంది మరో తెలుగు అమ్మాయి మానస వారణాసి. పక్కా హైదరాబాదీ అయిన ఈమె చిన్నప్పుడు ఇక్కడే చదువుకుంది . కానీ తన తండ్రి ఉద్యోగరీత్యా మలేషియా వెళ్ళిపోయింది. అక్కడే పదవ తరగతి వరకు చదువుకున్న ఈమె మళ్లీ హైదరాబాద్ కి వచ్చి వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదువుకుంది. ఆ సమయంలో మోడలింగ్ వైపు అడుగులు వేసిన ఈమె.. 2020లో మిస్ తెలంగాణగా నిలిచి , అదే ఏడాది ఫెమినా మిస్ ఇండియా, మిస్ ఇండియా వరల్డ్ కిరాటాలు కూడా సొంతం చేసుకుంది. అలాంటి ఈమె తాజాగా 'కపుల్ ఫ్రెండ్లీ' అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న మానస వారణాసి.. ఈ సినిమాతో తన నటనను నిరూపించింది. అంతేకాదు ఈ ఒక్క సినిమాతో ట్రెండింగ్ లో నిలిచింది ఈ ముద్దుగుమ్మ. అలా ఈ ముగ్గురు హీరోయిన్లు కూడా తమ నటనతో ఒకరి తర్వాత ఒకరు సత్తా చాటుతూ వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. అటు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్న పక్క రాష్ట్రాల హీరోయిన్లు అనగా రుక్మిణి వసంత్, అనుపమ పరమేశ్వరన్, ఖయాదూ లోహర్, మమితాబైజు ఇలా కొంతమంది హీరోయిన్లకు చెక్ పెడుతూ టాలీవుడ్ లోనే అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో తమ కంటూ ఒక గుర్తింపును దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక వీరిని బట్టి చూస్తుంటే ఇప్పటికైనా తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వరు అనే పాత పదాన్ని పక్కన పెట్టాలి అని.. టాలెంట్ ఉంటే తెలుగు పరిశ్రమ కచ్చితంగా ఆదరిస్తుంది అని నిరూపిస్తున్నారు. ఇక మునుముందు ఇండస్ట్రీలోకి రావాలనుకునే అమ్మాయిలకు వీరు రోల్ మోడల్ అని కూడా చెప్పవచ్చు.

## మీరా జాస్మిన్ టాలీవుడ్ లో సెకెండ్ ఇన్నింగ్స్!



కేరళ కుట్టి మీరాజాస్మిన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అసవరం లేని పేరు. తెలుగులో నటించింది కొన్ని సినిమాలే? వాటితోనే తనదైన ముద్ర వేసింది. అమ్మడు అందం, అభినయంతో ప్రేక్షకుల్ని కట్టివడేసింది. -అమ్మాయి బాగుంది-,- గుడుంబా శంకర్-, - భద్ర-, - రారాజు-, -మహారథి-, -గోరింటాకు- లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలతో పాటు పేర్లలల్ గా కన్నడ, తమిళ, మలయాళ భాషలో కూడా సినిమాలు చేసింది. అమ్మడు ఎక్కువగా మాతృ భాషకు ప్రాధన్యత ఇచ్చి పనిచేసింది. తెలుగులో చివరిగా స్వాగ్ అనే చిత్రంలో నటించింది. వాస్తవానికి 2013 తర్వాత కేవలం రెండు తెలుగు సినిమాల్లోనే నటించింది. అవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. అటుపై 2014లో ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. దీంతో తెలుగు సినిమాలకు పర్తిగా దూరమైంది. అప్పటి నుంచి ఇతర భాషల్లోనే బిజీగా కొనసాగింది. ప్రస్తుతం మాలీవుడ్, శాండిల్ వుడ్ లో ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే తాజాగా మీరాజాస్మిన్ మళ్లీ టాలీవుడ్ లో కంబ్యాక్ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. వేర్వేరు భాషల్లో సెకెండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తోన్న నేపథ్యంలో తెలుగులో మళ్లీ ఎందుకు పని చేయకూడదు అన్న ఆలోచన నుంచి అమ్మడు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్న పాత పరిచయాలతో టాలీవుడ్ మేనేజర్లకు టచ్ లో కి వెళ్తోందని తెలిసింది. మీరాజాస్మిన్ వయసు 44 ఏళ్లు. కీలక పాత్రలటకు..క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మంచి అవకాశాలు వస్తాయి. అంతకంటే ముందే సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ చెప్పొచ్చు. చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున లాంటి స్టార్లకు మ్యాచ్ అవుతుంది. ఆ నలుగురు హీరోలకు హీరోయిన్ల సమస్య ఎప్పుడూ ఉంటుంది. కాబట్టి మేకర్స్ సీనియర్లకు జోడీగా ఎంపిక చేయోచ్చు. వీరితో మీరాజాస్మిన్ నటించింది లేదు. తర్వాత తరం స్టార్లతోనే సినిమాలు చేసింది. ఈనేపథ్యంలో సీనియర్ల సరసన ఫ్రెష్ అప్పిరియన్స్ ఇస్తోంది.

## కనకవతి బాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్!



రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. -కాంతార చాప్టర్ వన్- లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న -టాక్సిక్- లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -డ్రాగన్- లోనూ ఛాన్స్అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

Printed published and owned by Gongura srinivasara Rao. 41-29/6-76 RANIGARI THOTA, KRISHNALANKA, VIJAYAWADA, KRISHNA, ANDHRAPRADESH - 520013